క్లుప్తంగా

బీజేపీ 'ప్రజాపోరు'

చాపాడు : ప్రజల సమస్యల పరిష్కారం కోసం 'బీజేపీ ప్రజాపోరు' నిర్వహిస్తున్నామని ఆ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాచనూరు సుబ్బరాయుడు తెలిపారు. మండల పరిధిలోని చెండ్లూరు, అన్నవరం, మదూరు, చెంచుపల్లె, చిన్నవరదాయపల్లె గ్రామాల్లో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపోరు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో బీజేపీ నాయకులు పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివలింగాన్ని తాకిన సూర్య కిరణాలు

పోరుమామిళ్ల : పట్టణంలోని పురాతన శివాలయం శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి సమేత రామలింగేశ్వస్వామి దేవస్థానంలో బుధవారం సూర్య కిరణాలు గర్భగుడిలోని శివలింగాన్ని తాకాయి. సమాచారం తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు తులసి సుధాకర్ మాట్లాడుతూ శివరాత్రికి ముందు సూర్యకిరణాలు స్వామిని ప్రతి ఏడాది తాకుతున్నాయని తెలిపారు.

ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పోలమ్మ

కాశినాయన : ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఎంపీపీ నల్లేరు పోలమ్మ, ఎంపీడీఓ మధుసూదన్‌రెడ్డి కోరారు. బుధవారం మండల కేంద్రం నరసాపురంలోని స్త్రీశక్తిభవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంతో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఎక్కడైనా తాగునీటి ఇబ్బందులు ఉంటే ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఉపాధి పనులను అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రారంభించాలని తెలిపారు. సచివాలయాలకు ప్రజలు వచ్చినప్పుడు సత్వరమే వారి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండల స్థాయి అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో తహసీల్దారు కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈలు సందీప్, పుల్లయ్య, కిశోర్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సీబీఐటీలో సివిల్, సీఎస్‌సీ వర్క్‌షాప్

చాపాడు : స్థానిక చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(సీబీఐటీ)కాలేజీలో బుధవారం సివిల్, సీఎస్‌సీ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆగ్మెంట్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీపై నిర్వహించిన ఈ వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా చెన్నైకి చెందిన గ్లోబల్ ఎడ్యుకేట్ కనెక్ట్ ప్రైవేటు లిమిటెడ్ ఫౌండర్ మిస్టర్ కుమారన్ రాజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ సివిల్ విభాగంలో విద్యార్థులకు బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్‌పై వీడియో ద్వారా వివరించారు. కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు వర్చువల్ రియాలిటీ టెక్నాలజీ యొక్క ఉపయోగాలు, వాటి కోడింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ డా.జి.శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ప్రొద్దుటూరు : స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాల విద్యార్థులు వైవీ యూనివర్సిటీ విడుదల చేసిన 3, 5వ సెమిస్టర్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచారు. మూడో సెమిస్టర్ బీఎస్సీ ఎంఎస్‌సీఎస్‌లో భారతి లక్ష్మి 9.5, ఎంపీసీఎల్‌లో తేజస్విని 8.9, బీకాం కంప్యూటర్స్‌లో ముస్కాన్ 8.9, ఐదో సెమిస్టర్‌లో బీఎస్సీ ఎంఎస్‌సీఎస్‌లో భవ్యశ్రీ 9.2, ఎంపీసీఎస్‌లో వెంకటశ్రీ వైష్ణవి 9.0, బీకాం కంప్యూటర్స్‌లో ఆసిఫ్ 8.6 గ్రేడ్ పాయింట్లు సాధించారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ రాఘవరెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

సీవీ రామన్ ప్రయోగాలు అద్భుతం

పోరుమామిళ్ల : సైన్స్ రంగంలో సీవీ రామన్ చేసిన ప్రయోగాలు అద్భుతం, అనితర సాధ్యమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేష్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్‌రావు కొనియాడారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సైన్స్ డే సందర్భంగా రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సులోచన, హరిబాబు, సబిత, శ్రీనివాసులు, ఈశ్వరయ్య, రవిచంద్ర పాల్గొన్నారు.

జానెడు స్థలం ఇవ్వని టీడీపీ విమర్శించడమా?

- నన్ను ఎమ్మెల్యేగా.. అవినాష్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి పిలుపు
- ఎన్నికల ప్రచారంలో రాచమల్లు దంపతులు



ఎన్నికల ప్రచారంలో అవ్వతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు : నియోజకవర్గంలో చంద్రబాబు ప్రభుత్వంలో జానెడు స్థలం కూడా ఇవ్వని టీడీపీ నాయకులు ఒకటిన్నర సెంటు ఇచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై విమర్శలు చేసే నైతికత లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి హెచ్చరించారు. స్థానిక మున్సిపాలిటీలోని 13వ వార్డులో బుధవారం రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డులో సంక్షేమ పథకాల ద్వారా రూ.24 కోట్లు ప్రజలకు లబ్ధి చేకూరిందన్నారు. మున్సిపల్ నిధులు రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, కాలువలు నిర్మించామని తెలిపారు. రూ.53 కోట్లతో కూరగాయల మార్కెట్‌ను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రూ.600 కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులను వివరించారు. పేదలకు 24వేల ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైస్ చైర్మన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సీఎస్ ఖాజామొహిద్దీన్, వార్డు ఇన్‌చార్జి సన్నేసాహెబ్, బాబావల్లి, బాషా, ఖాదర్, రఫి, మాజీ కౌన్సిలర్ గాండ్ల నారాయణస్వామి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, గుర్రం లావణ్య, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్ రెడ్డి, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, బండారు సూర్యనారాయణ, పోతిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్లు చౌడం రవిచంద్ర, ఉప్పర మురళి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ కాలనీలో డ్రైనేజీ కాలువ నిర్మిస్తా

గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని భగత్‌సింగ్ కాలనీలోని ఐదు వీధుల్లో వెంటనే డ్రైనేజీ కాలువలను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నానని రాచమల్లు శివప్రసాదరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం సాయంత్రం భగత్‌సింగ్ కాలనీ వాసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగానే ఈ సమస్య పరిష్కారం కాలేదన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. సర్పంచ్ గద్దా మోషా, మాజీ సర్పంచ్ దేవీప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండన్న, ఎంపీటీసీ ఓబయ్య యాదవ్, వార్డు మెంబర్ ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రచారం

మున్సిపాలిటీ పరిధిలోని 25వ వార్డులో గురువారం ఉదయం 7 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కమిశెట్టి బాబు తెలిపారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ నుంచి శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

రైతుల పక్షపాతి సీఎం జగన్



గోపాయపల్లెలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరుతున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

రాజుపాళెం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని శివప్రసాదరెడ్డి కొనియాడారు. రాజుపాళెం మండలంలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని ఆలయాల్లో బుధవారం ఎమ్మెల్యే, ఆయన సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, యువ నాయకుడు రాఘవేంద్రారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014, 2019 ఎన్నికల్లో ఈ ఆలయంలోనే పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా సంజీవరాయస్వామి ఆలయంలోనే పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించామని తెలిపారు. అనంతరం వెల్లాల గ్రామంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన సోదరుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు అంజనీకుమారి, ఎంపీపీ సలోమి, వైస్ ఎంపీపీ నారాయణరెడ్డి, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి ప్రచారం ప్రారంభించారు.

గోపాయలపల్లెలో ఘన స్వాగతం

మండలంలోని గోపాయపల్లె గ్రామంలో కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాణసంచా పేల్చుతూ, డప్పు వాయిద్యాల నడుమ నాయకులు, కార్యకర్తలు కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన తమ్ముడు రాచమల్లు శివప్రసాదరెడ్డిని ఎమ్మెల్యేగా, వైఎస్ అవినాష్‌రెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

చర్చి, మసీదులకు విరాళం

గోపాయపల్లె గ్రామంలో గతంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఇచ్చిన హామీ మేరకు చర్చికి రూ.2 లక్షలు, మసీదుకు రూ.1.50 లక్షలు సంఘ పెద్దలకు అందించారు. అలాగే శ్మశాన వాటికకు తమ వంతు సహాయ సహకారాలు అందించామని సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాంరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేద పాఠశాల భవనాన్ని ప్రారంభించిన రాచమల్లు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం నూతనంగా నిర్మించిన శైవాగమ వేద పాఠశాల భవనాన్ని రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రారంభించారు. ఆయనకు పూర్ణకుంభంతో వేదపాఠశాల విద్యార్థులు స్వాగతం పలికారు. అగస్త్యేశ్వరస్వామి, రాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రూ.60 లక్షలతో నిర్మించిన వేద పాఠశాలను, రూ.16.50 లక్షలతో నిర్మించిన వాహనశాలను, రూ.13 లక్షలతో నిర్మించిన గోశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రఘురామిరెడ్డి, దేవాదాయశాఖ డీసీ గురుప్రసాద్, ఏసీ శంకర్ బాలాజీ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి నరసింహారెడ్డి, ఆలయ కమిటీ మెంబర్లు మల్లికార్జున శెట్టి, నాగేశ్వరి, గోవర్ధన్‌రెడ్డి, భారతి, వెంకటసుబ్బయ్య, వెంకటేష్, నాగలక్షుమ్మ, సావిత్రమ్మ, మహేశ్వరశర్మ, ఆలయ మాజీ చైర్మన్ శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక చొరవ

వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నాగిరెడ్డి



రామాలయ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న నాగిరెడ్డి

చాపాడు : ఆలయాల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని మైదుకూరు నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. మండలంలోని రేపల్లె గ్రామంలో బుధవారం రూ.40 లక్షల దేవాదాయ ధర్మాదాయ శాఖ నిధులతో చేపట్టిన పట్టాభిరామాలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ స్థానికుల కోరిక మేరకు రేపల్లెలో ఆలయ నిర్మాణం కోసం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ప్రత్యేక చొరవతో దేవదాయ ధర్మాదాయ శాఖ రూ.40 లక్షలు మంజూరు చేయించారని తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తోందని తెలిపారు. ఆలయ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని నాగిరెడ్డి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య, సర్పంచ్ మునీంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు నీలానందరెడ్డి, శాంతరాజు, మాజీ జెడ్పీటీసీ గంగులయ్య, జయసుబ్బారెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేష్‌యాదవ్, లక్ష్మీరెడ్డి, నిరంజన్‌రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ అభివృద్ధితోనే దేశాభివృద్ధి



విజేతలకు బహుమతులు అందిస్తున్న డీవీ సుబ్బానాయుడు, గోపినాథ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో బుధవారం ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ నమూనాలను ప్రదర్శించి వివరించారు. చంద్రయాన్-3, సోలార్ సిస్టమ్, డ్రిప్ ఇరిగేషన్, సీవీ రామన్ ఎఫెక్ట్, ధ్వని తరంగాలు తదితర వాటిని ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ శివరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు సూర్యకుమారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నమూనాలను తిలకించి విద్యార్థులను అభినందించారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో..

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పట్టణంలో జాతీయ సైన్స్ దినోత్సవం నేపథ్యంలో జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ డి.నరసింహారెడ్డి మాట్లాడుతూ సైన్స్ ప్రజల ఆలోచనలను పెంచుతుందని, జీవన ప్రమాణాలను పెంచుతుందని తెలిపారు. ప్రజల్లో సైన్స్ భావాలు పెరిగేలా జేవీవీ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు డాక్టర్ వి.శివారెడ్డి, ఉపాధ్యక్షుడు వి.రాజశేఖర్ పాల్గొన్నారు.

సైన్స్‌తో సుస్థిర భవిష్యత్తు

సైన్స్‌తో సుస్థిర భవిష్యత్తు సాధ్యమని జిల్లా సైన్స్ సమన్వయకర్త డీవీ సుబ్బానాయుడు తెలిపారు. మండలంలోని తాళ్లమాపురం జెడ్పీ హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్, వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. సైన్స్ అభివృద్ధితోనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంటుందన్నారు. విద్యార్థులు నిశిత పరిశీలన, ప్రయోగాలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు గోపినాథ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, రఘురామయ్య, నాగభూషణం, అంకాల కొండయ్య, వెంకట నాయక్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే

స్థానిక గౌతమ్ హైస్కూల్‌లో బుధవారం జాతీయ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన పలు రకాల నమూనాలు అందరికీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకుని శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ సేవ చేయాలని కరస్పాండెంట్ సుధీర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు , విద్యార్థులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

చాపాడు : విద్యార్థులు సైన్స్ ఫలితాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు డివిజనల్ రేంజ్ ఆఫీసర్ హేమాంజలి అన్నారు. స్థానిక ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో బుధవారం భారతీయ శాస్త్రవేత్త డా. సీవీ రామన్ జయంతి పురస్కరించుకుని ఎడ్యుఫైర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఎఫ్‌ఆర్‌ఓ మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన వాటర్ డిస్పెన్సర్, సోలార్ సిస్టం, టైం ట్రావెల్, హీమో డయాలసిస్, సోర్సెస్ ఆఫ్ ఎనర్జీ చంద్రయాన్, వాటర్ అలారం, డ్రిప్ ఇరిగేషన్, సింధూ నాగరికత నిర్మాణం తదితర నమూనాలు బాగున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జయచంద్రారెడ్డి, పాఠశాల డైరెక్టర్ వి.లోహిత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఫేర్

మండల పరిధిలోని నరహరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైన్స్ డే పురస్కరించుకుని సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు నరసింహాశాస్త్రి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రయోగ నమూనాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మైదుకూరులో..

మైదుకూరు : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం రామన్ ఎఫెక్ట్ గురించి ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు.

విద్యార్థుల్లో సృజనాత్మక పెంచాలి

అట్లూరు : విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సమగ్ర శిక్ష పతకాధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ జయంతి పురస్కరించుకుని బుధవారం మండల పరిధిలోని సోమేశ్వరపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ప్రగతి సృజనాత్మక ఆలోచనలతో ముడిపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అట్లూరు, గోపవరం, వీరపునాయునిపల్లి, బి. కోడూరు, సిద్దవటం మండల విద్యాశాఖ అధికారులు విలియం రాజు, ఖాదర్‌వల్లి, చెన్నయ్య, రఘురామిరెడ్డి, జాఫర్‌సాదిక్, సునీల్ కుమార్, శంకరయ్య, కమలకూరు, అట్లూరు, సోమేశ్వరపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రేమకుమారి, అశ్వత్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు ఆసరాగా పీఎం కిసాన్



మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీవిద్యారాణి

మైదుకూరు : కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ ద్వారా అందిస్తున్న ఆర్థిక సాయం రైతులకు ఆసరాగా ఉంటుందని మండలంలోని వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి, శాస్త్రవేత్త శ్రీవిద్యారాణి అన్నారు. బుధవారం కేవీకేలో పీఎం కిసాన్ 16వ విడత నిధుల విడుదల సందర్భంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ, పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమాన్ని రైతులతో కలిసి శాస్త్రవేత్తలు ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా శ్రీవిద్యారాణి మాట్లాడుతూ పీఎం కిసాన్ సన్న, చిన్న కారు రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. శాస్త్రవేత్త కాంతిశ్రీ మాట్లాడుతూ రైతులు పీఎం కిసాన్ పొందేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఫిరోజ్ హుస్సేన్, లావణ్య, గ్రోమోర్ మేనేజర్ రంగయ్య, రైతు నాయకుడు బీపీ ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు మెరుగైన వైద్య సేవలు

రీజనల్ ప్రోగ్రామ్ మేనేజర్ కలీం



1962 వాహనాన్ని పరిశీలిస్తున్న రీజనల్ ప్రోగ్రాం మేనేజర్ కలీం

కమలాపురం : పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైఎస్సార్ పశు వైద్యశాల రీజనల్ ప్రోగ్రామ్ మేనేజర్ కలీం అన్నారు. కమలాపురం పట్టణంలోని పశు వైద్య వాహనాన్ని ఆయన బుధవారం తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, పశువులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వాహనంలో ఏర్పాటుచేసిన ల్యాబోరేటరీ, మందులు ఎంత మేరకు అందుబాటులో ఉన్నాయో పరిశీలించారు. ప్రతి రోజు ఎన్ని కాల్స్ వస్తున్నాయని, ఎన్ని పశువులకు సేవలు అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు ఆరోగ్య భద్రత కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 1962 సంచార వాహనాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇక్కడ చికిత్స అందించలేని కేసులను మాత్రమే పశువైద్య శాలలకు తరలించేలా వాహనం రూపొందించారన్నారు. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి పశువైద్య సేవలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి అనిల్ కుమార్, 1962 వాహన సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రబాబును నమ్మి మోసపోవద్దు

- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి
- ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుధ పిలుపు



ప్రచారంలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

పోరుమామిళ్ల : ఇచ్చిన మాట తుంగలో తొక్కి మోసపు హామీలతో మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును నమ్మి మళ్లీ మోసపోవద్దని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ హెచ్చరించారు. ×మీ కోసం, మీ కుటుంబం కోసం సీఎం జగనన్న 125 సార్లు బటన్ నొక్కారు. మీరు రెండు సార్లు బటన్ నొక్కాలి¤ అని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కోరారు. బుధవారం మండలంలోని రంగసముద్రం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం సాయంత్రం ముందుగా శ్రీ మద్దిమాను గురప్పస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, గురప్పగారిపల్లెలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు రెండు బృందాలుగా గురప్పగారిపల్లె, రంగసముద్రం, నర్సింగుపల్లె గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ జగనన్న చెప్పిందే చేశారని, చేసేదే చెప్తున్నారన్నారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారని, భవిష్యత్తులో మరింత గొప్పగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలబెడుతారని తెలిపారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకం ఒకటికి మించి అందిందన్నారు. కుల, మత, పార్టీ తేడాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ జగనన్న మేలు చేశారు కనుకే.. మళ్లీ గెలిపించాలని ఓటు అడుగుతున్నామన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి, నాట్య కళల రాష్ట్ర డైరెక్టర్ ఈశ్వరమ్మ, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైఎస్ ఎంపీపీ సీఎం బాషా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజీవ్‌బాషా, చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచులు రవిప్రకాష్‌రెడ్డి, కె.రమణారెడ్డి, మాజీ సర్పంచులు ఆదిబోయిన కొండయ్య, భూతప్ప, మాజీ ఉపసర్పంచ్ రాళ్లపల్లె నరసింహులు, ఉపసర్పంచ్ రుద్రవరం నాగేంద్రప్రసాద్, మానవహక్కుల రాష్ట్ర నేత గంగన్న, పార్టీ నాయకులు తులసి సురేష్‌బాబు, కూల్‌డ్రింక్ బాబు, దాదాపీర్, హబీబ్, చాపాటి సాయి నారాయణరెడ్డి, రంగసముద్రం పంచాయతీ నాయకులు, వార్డు మెంబర్లు, పెద్దసంఖ్యలో మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం ర్యాలీ



మాట్లాడుతున్న సత్యనారాయణ

ప్రొద్దుటూరు : మండలంలోని అమ్మృతానగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కార్యాలయం నుంచి రాజీవ్ సర్కిల్ వరకు సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008, 2018లో ప్రభుత్వం పేదలకు అమృతానగర్‌లో ఇళ్ల స్థలాలు ఇచ్చిందన్నారు. అక్కడ మౌలిక వసతులు కల్పించాలని ఆందోళన చేస్తున్నా అధికారులు, పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హసీనా, మల్లికా భాను, నరసింహ, గోవిందమ్మ, శంషాద్, షకీలా, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, ప్యారీ, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్ల పట్టాలివ్వాలి



ఏఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం నాయకులు

గోపవరం : ఇప్పటి వరకు అర్హత ఉండి ఇళ్ల స్థలాలు లేని పేదలకు పట్టాలివ్వాలని గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం బద్వేలు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, జకరయ్య, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ నారాయణ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రం అందజేశారు. గోపవరం రెవెన్యూ పొలం 1,557 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో వైఎస్సార్ కాలనీ పేరుతో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. అర్హులైన పేదలందరికి ఇళ్లపట్టాలు మంజూరు చేసి వారికి పక్కాగృహాలు మంజూరు చేయాలన్నారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పార్టీలకతీతంగా పేదలకు న్యాయం చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి ఫోరం నాయకులు రామరాజుబాబు, చంద్రపాల్, జయపాల్, సుబ్రమణ్యం, నారాయణ, కల్యాణ్ ఉన్నారు.

టీచింగ్ మెటీరియల్ పంపిణీ

ప్రొద్దుటూరు : రాష్ట్రీయ సేవా సమితి వికాస్ విహార్ మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలోని 60 మంది విద్యార్థులకు బుధవారం సీఆర్‌సీ రిహబిలిటేషన్ స్కిల్ డెవలప్‌మెంట్ నెల్లూరు సహకారంతో ఉచిత టీచింగ్ మెటీరియల్ అందించారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలు విలువ చేసే టీచింగ్ మెటీరియల్ కిట్ ఇచ్చినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

కోలాటం బృందం గిరిప్రదక్షణ

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణానికి చెందిన సావిత్రిబాయి అభ్యుదయ మహిళా బృందం మల్లిక ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన 123 మంది మహిళలు సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కోలాట నృత్యం చేస్తూ అరుణాచల గిరిప్రదక్షణ చేశారు. కళాకారులు కోలాట ప్రదర్శనకు భారత్ బుక్ ఆఫ్ రికార్డు లభించింది.